ప్రజారోగ్యానికి నిండైన భరోసా

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన
- పలు రోగాలకు వైద్య పరీక్షలు, మందుల పంపిణీ


దేవరాపల్లి: రోగికి కేస్ సీట్ అందిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


చోడవరం: గంధవరంలో పోషకాహార స్టాళ్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


రావికమతం: వైద్య శిబిరానికి వృద్ధులను తీసుకొస్తున్న వలంటీరు రమ్య


నర్సీపట్నం: వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్


మాడుగుల: బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది


మాడుగుల: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రామధర్మజ, ప్రత్యేకాధికారి ప్రభాకరరావు


గొలుగొండ: మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు


రావికమతం: కార్యక్రమానికి హాజరైన పెద్ద సంఖ్యలో ప్రజలు


మాడుగుల: అంగన్వాడీ కార్యకర్తలు ఆకుకూరలతో ఏర్పాటు చేసిన స్టాల్

కె.కోటపాడు/దేవరాపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి నిండైన భరోసా కల్పిస్తున్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కె.కోటపాడు మండలం దాలివలస, దేవరాపల్లి మండలం ఎం.అలమండలో శనివారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో 14 రకాల పరీక్షలు, 172 రకాల మందులు అందిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్యోతి, ప్రోగ్రాం అధికారి సురేష్‌కుమార్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల పరిశీలకుడు ఉరుకూటి అప్పారావు, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీలు ఈర్లె అనురాధ, కర్రి సత్యం, మండల ప్రత్యేకాధికారి వి.రవీంద్రనాథ్, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఎంపీడీవోలు సిహెచ్. సుబ్బలక్ష్మి, శచీదేవి, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, లెక్కల నాగ విజయలక్ష్మి, సర్పంచ్‌లు దాడి జగన్, భూమిరెడ్డి దేముళ్లు, ఎంపీటీసీ పోతల వెంకటరావు, పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు వేచలపు దొరబాబు, చీపురపల్లి అచ్చి బాబు, బండారు లక్ష్మణరావు, చల్లా మంగ, దొగ్గ ఉమాశంకర్, చీపురపల్లి గోవింద, మాజీ సర్పంచ్‌లు పోతల లక్ష్మి, ఆదిరెడ్డి రామునాయుడు, దాట్ల శివాజీరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బండారు ప్రసాదరావు, పాల సంఘం అధ్యక్షుడు పాలిపిరెడ్డి రమణ, ఐసీడీఎస్ సీడీపీవో వి.మంగతయారు పాల్గొన్నారు.

గొలుగొండ: పుత్తడిగైరంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ గజ్జెలపు మణికుమారి, పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, తహసీల్దార్ ఆనందరావు ప్రారంభించారు. ప్రత్యేకాధికారి మోహనరావు, సిబ్బంది హాజరయ్యారు.

రోగుల్లో ఆనందం

రావికమతం: తట్టబందలో స్పెషల్ ఆఫీసర్, జిల్లా మలేరియా అధికారి వరహాలుదొర పర్యవేక్షణలో సేవలందించారు. ప్రత్యేక వైద్యులతో గ్రామానికి వచ్చి వైద్య సేవలతోపాటు మందులివ్వడంపై రోగులు కిల్లా రాజిబాబు, అచ్చియ్యమ్మ, కన్నూరు రాజిబాబు, చినప్పలనాయుడు, బండారు దేముడు, సిద్దా సన్యాసినాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ పైల రాజు, సర్పంచ్ గోకివాడ రమణ, చోడవరం ఏఎంసీ వైస్ చైర్మన్ రాజాన నర్సింహులు, ఎంపీటీసీ శేషుబాబు, మండల ప్రత్యేకాధికారి కిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు పర్యవేక్షించారు.

మాకవరపాలెం: తామరం సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ సత్యవేణి ప్రారంభించారు. వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, ఎంపీడీవో అరుణశ్రీ, తహసీల్దార్ ప్రసాద్, పార్టీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, తూర్పుకాపు సంఘం అధ్యక్షుడు గొంతిన హరిబాబు, నాయకుడు పెట్ల భద్రాచలం, సర్పంచ్ చెల్లారత్నం పాల్గొన్నారు.

నాతవరం: మండల కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స ప్రారంభించారు. నాతవరం, గునుపూడి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది రోగులను పరీక్షించారు. ఎంపీడీవో హనుమంతరావు, సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ కరక రేణుక పాల్గొన్నారు.

రోలుగుంట: జానకిరాంపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ టి.వి.రమణ ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరాన్ని సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించారు.

మాడుగుల/మాడుగుల రూరల్: స్థానిక సచివాలయం -2 వద్ద జగననన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ రాజారామ్, ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, తహసీల్దార్ పీవీరత్నం ప్రారంభించారు. నడుమునొప్పితో బాధపడుతున్న మిరియాల అప్పారావు, రాపర్తి లక్ష్మిలతోపాటు మరికొంత మంది రోగుల ఇళ్లకు వెళ్లి స్పెషలిస్టు వైద్యులు పరీక్షించారు. సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాళ్లను ప్రదర్శించారు. వీరవల్లి అగ్రహారంలో ఇంటింటికీ వెళ్లి బీపీ, సుగర్, పరీక్షలు చేశారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కేజేపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు లీలాప్రసాద్, ప్రసాద్‌పాత్రుడు, సీహెచ్‌వో పుష్పమ్మ, ఎంఈవోలు బి.దేముడమ్మ, పాండురంగారావు పాల్గొన్నారు.

చీడికాడలో..

చీడికాడ మండలం అప్పలరాజుపురంలో జగనన్న సురక్ష శిబిరాన్ని జెడ్పీటీసీ లాలం శారదా జానకీరామ్, ఎంపీపీ కురచా జయమ్మ ప్రారంభించారు. సర్పంచ్ చుక్కా అప్పలనాయుడు, ఎంపీడీవో జయప్రకాశ్‌రావు, ఐసీడీఎస్ పీవో శ్రీదేవి పాల్గొన్నారు.


రావికమతం: వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజు


మాకవరపాలెం: రోగులకు అందుతున్న సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


మాకవరపాలెం: రోగుల నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది


నాతవరం: కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ అప్పలనర్స


రోలుగుంట: రోగులకు రోగ కేస్‌సీట్ అందజేస్తున్న సర్పంచ్ కృష్ణంనాయుడు, అధికారులు


మాడుగుల రూరల్: వీరవల్లి అగ్రహారం నెయ్యిల వీధిలో బీపీ పరిశీలిస్తున్న సీహెచ్‌వో మాధురి

పేదలకు వైద్యం భారం కాకూడదనే...

- జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


నర్సీపట్నం: జగనన్న ఆరోగ్య సురక్ష బ్యాగ్‌లను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: పేదలకు వైద్యం భారం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. నర్సీపట్నం మండలం యరకన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దీనిలో భాగంగా రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రోగం తీవ్రతను బట్టి 7 నుంచి 14 రకాల వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరం అనుకుంటే ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు హాస్పిటళ్లలో వైద్య సేవలందిస్తారన్నారు. ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ శానాపతి వెంకటరత్నం, సర్పంచ్ నారాయణమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శాంతి, ఎంపీటీసీ బోళెం వెంకటేష్, తహసీల్దార్ అన్నాజీరావు, ఎంపీడీవో జయమాధవి, మున్సిపల్ కమిషనర్ కనకారావు, పీఆర్‌డీఈ ఈశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ సుర్ల శేఖర్ పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా గ్రామాల్లోనే కార్పొరేట్ వైద్యం

- పి. భీమవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


బుచ్చెయ్యపేట: పి. భీమవరంలో రోగికి కేస్ సీట్ అందిస్తున్న విప్ కరణం ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట/చోడవరం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పైసా ఖర్చు లేకుండా వైద్య సేవలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం బుచ్చెయ్యపేట మండలం పి. భీమవరం, చోడవరం మండలం గంధవరంలో ఆయన ప్రారంభించారు. పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చి పేదోడికి కార్పొరేట్ వైద్య సేవలు దరి చేర్చారన్నారు. ఇప్పుడు తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీలో 3,150 రోగాల్ని చేర్చి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. డీపీవో శిరీషారాణి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు దేవర అప్పారావు, సర్పంచ్‌లు పినపోలు రామునాయుడు, ఆది సత్తిబాబు, గోపిశెట్టి శ్రీను, మాజీ సర్పంచ్ ఆది ప్రకాష్, జిల్లా ఇమ్యూనియేషన్ అధికారి మురళీధర్, తహసీల్దార్లు తిరుమలరావు, వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు చైతన్య, సువర్ణరాజు, చోడవరం డివిజన్ 104 వెహికల్ సూపర్‌వైజర్ కుమార్ ఆంజనేయ, చోడవరం మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొడ్డేడ సూర్యనారాయణ, మొల్లి చినఅప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ మొల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

పలు మండలాల్లో తొలి రోజు వైద్య సేవలివే...

- దేవరాపల్లి మండలం ఎం.అలమండలో గైనిక్ వైద్య నిపుణురాలు జి.ఎ. వైదేహి, ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు జాన్ దివాకర్, ఫ్యామిలీ ఫిజీషియన్ బి. హారిక, జనరల్ డాక్టర్ ఎస్. లలిత, ఆప్తమాలిక్ డాక్టరు నవీన పాల్గొన్నారు. 366 మందికి వైద్య సేవలు, 290 మందికి ల్యాబ్ పరీక్షలు చేశారు.
- కె.కోటపాడు మండలం దాలివలసలో వైద్యులు నిర్మల, సుబ్రహ్మణ్యం, శైలజ, కల్యాణి, మహేష్‌చంద్ర పాల్గొని 210 మందికి వైద్య సేవలందించారు.
- బుచ్చెయ్యపేట మండలం పి.భీమవరంలో 210 మందికి వైద్య సేవలు, కార్పొరేట్ వైద్యానికి 21 మంది ఎంపిక చేశారు.
- నర్సీపట్నం మండలం, యరకన్నపాలెంలో స్పెషలిస్టు, ఫ్యామిల వైద్యులు అనుషా, సుమ, ప్రతిభ, లిల్లీ పాల్గొని 250 మందికి వైద్య సేవలు, 105 రకాల మందులు, కళ్లజోళ్లు ఉచితంగా పంపిణీ చేశారు.
- గొలుగొండ మండలం పుత్తడిగైరంపేటలో 220 మంది వైద్య పరీక్షలు చేశారు.
- రావికమతం మండలం తట్టబందలో స్పెషలిస్ట్ వైద్యులు అశోక్‌కుమార్, సునీత, రావికమతం,కొత్తకోట పీహెచ్‌సీల వైద్యాధికారులు శ్రీనివాస్, సురేఖ, సురేష్, టీబీ సూపర్‌వైజర్ ఈశ్వరరావు, 229 మందికి వైద్య పరీక్షలు చేశారు.
- మాకవరపాలెం మండలం తామరం సచివాలయంలో వైద్యాధికారి శ్రీవిద్యతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన స్పెషలిస్టు వైద్యులు 258 మందికి పరీక్షించారు. వీరిలో 13 మందికి ఉన్నత చికిత్సలు అవసరంగా గుర్తించారు.
- నాతవరంలో వైద్యాధికారులు ప్రసన్న, రాజేష్ నాయుడు, పద్మప్రియ 403 మంది రోగులను పరీక్షించారు.
- చోడవరం మండలం గంధవరంలో గవరవరం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది 300మందికి వైద్య పరీక్షలు చేశారు.
- రోలుగుంట మండలం జానకిరాంపురంలో ఈఎన్‌టీ డాక్టర్ వరప్రసన్న, ఆర్థోపెడిక్ డాక్టరు కె.గణేశ్వరరాజు, రోలుగుంట, బుచ్చింపేట పీహెచ్‌సీ వైద్యులు శ్రావణి, సునీత 208 రోగులను పరీక్షించి మందులందించారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి వైద్య నిపుణులు పంచాడ రేవతి అవసరమైన వారికి కంటి పరీక్షలు చేశారు.
- చీడికాడ మండలం అప్పలరాజుపురంలో వైద్యాధికారులు సునీల్‌కుమార్, శ్రీనివాసరావు 456 మంది రోగులను పరీక్షించి, ఆరుగురిని అనకాపల్లి, విశాఖ కేజీహెచ్‌లకు రిఫర్ చేశారు.
- మాడుగుల మండలం మాడుగుల గ్రామ సచివాలయం -2లో 154 మందికి వైద్య పరీక్షలు చేశారు. స్పెషలిస్టు వైద్యులు రేవతి, సంతోష్ కుమార్‌తోపాటు మరో నలుగురు వైద్యాధికారులు వైద్య సేవలందించారు.

క్లుప్తంగా

ప్రమాద బాధితుడికి రూ.24,401 సాయం


బాధితుడికి నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

రావికమతం: వ్యాన్ ఢీకొట్టి తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన కొత్తకోటకు చెందిన ప్రైవేటు టీచర్ పడమటి శ్రీనివాసరావు దయనీయ స్థితికి పలువురు దాతలు చలించిపోయి ఆర్థిక సాయమందిస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తకోట హైస్కూల్ ఉపాధ్యాయుడు గుమ్ముడు దొరబాబుతోపాటు మహిళలు, గ్రామస్తులు విరాళంగా సమకూర్చిన రూ.24,401 శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. శ్రీనివాసరావు తల్లి సైతం హృద్రోగ సంబంధిత సమస్యతో బాధపడుతోంది. తల్లీకొడుకు మంచం పట్టడంతో వృద్ధ తండ్రి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. దీనిపై 'అనుకోని ప్రమాదం అంతులేని ఆవేదన' శీర్షికన సాక్షిలో గత నెల 25న కథనం ప్రచురితం కావడంతో పలువురు దాతలు స్పందించి ముందుకు వస్తున్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు


తాము గీచిన చిత్రాలతో విద్యార్థులు

చోడవరం రూరల్: స్వచ్ఛతా హీ భారత్ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ సేవా పథకం విద్యార్థులు కళాశాల ఆవరణలో చెత్తా చెదారాలు తొలగించారు. స్వచ్ఛతా హీ భారత్ అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. న్యాయనిర్ణేతలుగా ఉపన్యాసకులు జి.సత్యనారాయణ, మల్లిబాబు, సూర్యవతి, జ్యోతి వ్యవహరించారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల పీవోలు డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, వి.రత్నభారతి, ఉపన్యాసకులు ఎస్‌ఎం.రఫీయుద్దీన్, నారాయణమూర్తి, వి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తాం


మాట్లాడుతున్న ఎంపీటీసీ చెక్కా ప్రభావతి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు జోగిరాజు

నాతవరం: ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులు సమాచారం ఇవ్వకపోవడంపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని నాతవరం సిగ్మెంట్ -2 ఎంపీటీసీ సభ్యురాలు చెక్కా ప్రభావతి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చెక్కా జోగిరాజుతో కలిసి శనివారం ఆమె మాట్లాడారు. సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనుల కార్యక్రమాలకు కనీస సమాచారం ఇవ్వకుండా తనను అగౌరవపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాతవరంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సైతం సమాచారం ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గణేష్ దృష్టికి తీసుకెళ్లి కలెక్టరుకు ఫిర్యాదు చేస్తానన్నారు. ఈ వియంపై ఎంపీడీవో హనుమంతరావును వివరణ కోరగా, ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూసుకుంటామన్నారు.

పీఏసీఎస్ సభ్యుల అభ్యున్నతికి కృషి

మాడుగుల రూరల్: కె.జె.పురం పీఏసీఎస్ అభ్యున్నతికి కృషి చేస్తున్నామని సంఘం పర్సన్ ఇన్‌చార్జి కాళ్ల రాము తెలిపారు. శనివారం సాయంత్రం సంఘ మహాజన సభలో ఆయన మాట్లాడుతూ సంఘం లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఎకరాకు రూ.5 లక్షల వ్యవసాయేతర రుణాలు అందిస్తామని, షేరు క్యాపిటల్ మీద 6 శాతం డివిడెండ్ సభ్యులకు అందించామన్నారు. సంఘ సభ్యుడు మరణిస్తే, కామన్ గుడ్ ఫండ్‌లో రూ.4 వేల సాయం అందించడానికి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘ మాజీ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, దండి బాబూరావు, సర్పంచ్ జామి రమణబాబు, సీఈవో కాళ్ల ఈశ్వరరావు, పాల సొసైటీ అధ్యక్షుడు యల్లపు వెంకట శ్రీనివాసరావు, మళ్ల కన్నబాబు, జి. కనకారావు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ఫిర్యాదులొస్తే సహించేది లేదు

ముస్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి


చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి


శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబును నిలదీస్తున్న వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ

నర్సీపట్నం: పారిశుధ్యంపై పదే పదే ఫిర్యాదులు వస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి హెచ్చరించారు. శనివారం చైర్‌పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ కౌన్సిలర్లు హాజరు కాలేదు. ముందుగా సమావేశంలో అధికారులు ఏజెండా చదివి వినిపించారు. మున్సిపాలిటీలోని శానిటేషన్ నిర్వహణ అధ్వానంగా ఉందని వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పాలకపక్ష కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిదొర, సిరసపల్లి నాని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. శానిటేషన్ నిర్వహణ అధికారులు గాలికి వదిలేశారని, ఇష్టానుసారంగా మాంసం దుకాణాలు ఏర్పాటు చేసి, చనిపోయిన మేకలు, కోళ్లను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ దుర్గంధం వెలువడుతోందని, వార్డుల్లో ఫాగింగ్ చేయకపోవటం వల్ల దోమల ఉధృతి పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. చైర్‌పర్సన్ కల్పించుకుని అవసరమైన సామగ్రి సమకూర్చినప్పుడు శానిటేషన్ ఎందుకు చేయటం లేదని అధికారులను ప్రశ్నించారు. పదే పదే శానిటేషన్ ఫిర్యాదులు రాకుండా అన్ని వార్డుల్లో శానిటేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. నాణ్యమైన మాంసం విక్రయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సారా విక్రేత అరెస్ట్

రావికమతం: గొంపలో ఐదు లీటర్ల సారాతోపాటు ఒకరిని అరెస్ట్ చేసినట్టు ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు శనివారం తెలిపారు. సారా విక్రయిస్తున్నట్టు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. గ్రామానికి చెందిన కంటిపాము రమణను పట్టుకుని, అతడి నుంచి సారా స్వాధీనం చేసుకున్నామన్నారు.

చీడికాడ మాజీ ఎంపీపీని పరామర్శించిన ధర్మశ్రీ

మాడుగుల రూరల్: ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోతల అచ్చిబాబు కుటుంబాన్ని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శనివారం రాత్రి పరామర్శించారు. తురువోలుకు చెందిన అచ్చిబాబు భార్య చిన్నమ్మలు గతంలో చీడికాడ ఎంపీపీగా పనిచేశారు. ఆమెను ఓదార్చారు. రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు యర్రా అప్పారావు, ఖండివరం మాజీ ఉప సర్పంచ్ సుంకర శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పి.టి.బాబు ఉన్నారు.

అంతర జిల్లా ఏటీఎం మోసగాడు అరెస్టు


- మోటార్‌సైకిల్, రూ.80 వేలు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం


ఏటీఎంలో మోసగాడు (సీసీటీవీ ఫుటేజీ) ,


ఏటీఎం మోసగాడు సురేంద్రకుమార్

చోడవరం రూరల్: ఏ.టి.ఎం కేంద్రాల వద్ద మాటు వేసి అమాయకులైన ఖాతాదారుల డబ్బు డ్రా చేయడం, పిన్ ఛేంజ్ చేయడం వంటి పనుల్లో సహకరిస్తూ, వారిని ఏమార్చి సొమ్మును కొల్లగొటే ఘరానా మోసగాడిని చోడవరం పోలీసులు అరెస్టు చేశారు. సీఐ బి.శ్రీనివాసరావు వివరాల ప్రకారం డాక్టరు బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరానికి చెందిన పల్లా సురేంద్రకుమార్ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతోపాటు ఇతర జిల్లాల్లో ఏటీఎం కేంద్రాల వద్ద పలువురిని మోసం చేశాడు. ఈ మేరకు నిందితుడు సురేంద్రకుమార్‌పై 54 కేసులు నమోదయ్యాయి. ఏటీఎం కేంద్రాల వద్ద నిందితుడు ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగి మాదిరిగా మెడలో ఐడీ కార్డు వేసుకుని ఉంటాడు. అమాయకులైన ఖాతాదారులు వచ్చిన సమయంలో వారికి డబ్బు డ్రా చేయడంలోను, కొందరికి పిన్ ఛేంజ్ చేయడం వంటి ఏటీఎం లావాదేవీల్లో సహకరిస్తాడు. ఆ సమయంలో వారి పిన్ నెంబర్ తెలుసుకుని, ఏటీఎం కార్డు తీసి ఇచ్చే సమయంలో చాకచక్యంగా మార్చేస్తాడు. ఆ తర్వాత వారి అకౌంట్‌లోని డబ్బు కొల్లగొడతాడు. ఈ రీతిలో మార్చిలో చోడవరం వచ్చిన నిందితుడు కొందరిని బురిడీ కొట్టించాడు. గత నెలలో ఇక్కడ మరి కొందరిని మోసగించాడు. వీటిపై నాలుగు ఫిర్యాదులు పోలీసులకు అందాయి. దీంతో చోడవరంలోని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సహాయంతో నిందితుడిని గుర్తించారు. అతడి ఫొటో ద్వారా చోడవరంలో ఏటీఎంల వద్ద తమ సిబ్బందిని కాపలా ఉంచడంతో పట్టుబడ్డాడు. అతడి నుంచి మోటార్‌సైకిల్‌తోపాటు, రూ.80 వేలు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. నిందితుడిని శనివారం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించామన్నారు.

వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం


అన్నసమారాధనలో భక్తులు


వీక్షకులను అలరించిన శక్తి బృందం డ్యాన్స్

చోడవరం: గోవాడలో వినాయకుడు పండగ అంగరంగ వైభవంగా జరిగింది. ఇక్కడ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడ్ని శనివారం నిమజ్జనం చేశారు. ఏఎంసీ చైర్మన్, గోవాడ సర్పంచ్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్న సమారాధనలో పాల్గొన్నారు.

రూ.28,100కు లడ్డూ వేలం

రోలుగుంట: స్థానిక వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం శనివారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వామివారి లడ్డూను వేలంలో రూ.28,100కు శీలం రెడ్డి చిట్టిలోవ దక్కించుకున్నాడు.

దేవరాపల్లి: ఎ. కొత్తపల్లి రామాలయం వద్ద అన్నసమారాధనలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. తొలుత వినాయకుడిని దర్శించుకుని పూజలు చేశారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, ఉప సర్పంచ్ పండూరి సరువునాయుడు పాల్గొన్నారు.

గొండుపాలెంలో అన్నసమారాధన

కె.కోటపాడు: గొండుపాలెంలోని కరణం వారి వీధిలో వినాయకుని మండపం వద్ద శనివారం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7997958337, 7075709854, 7997958336

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నర్సీపట్నం డివిజన్:
నర్సీపట్నం : 9010234557
చోడవరం : 9010210265
మాడుగుల : 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com